నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 11 సెప్టెంబర్ 2024 తెలంగాణ ప్రాంతీయం పేజీలు : 08

# వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్10 (నినాదం న్యూస్ ):** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఎన్.టి.ఆర్. నగర్ లో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలో అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలు చేపడుతుందని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ప్రజలు భయాందోళన చెందవద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజల సహాయార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు అత్యవసర సేవల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీర ప్రాంతాన్ని సందర్శించి నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు జిల్లాల్లో 4656 విగ్రహాలు

## గణేశ్ మండపాలకు జియో ట్యాగింగ్ ద్వారా భద్రత

### పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 10(నినాదం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లోని పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలో 4656 గణేశ్ విగ్రహాలు నెలకొల్పారని సీపీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పెద్దపల్లి జిల్లాలో 2405 విగ్రహాలు, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2251 ఉన్నాయని తెలిపారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ వినాయక ప్రతిమలకు జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలు , నిమజ్జన శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఈ ఏడాది నిబంధనల ప్రకారం ఆన్లైన్ లో అనుమతి తీసుకున్నారని తెలిపారు. బ్లూకోర్ట్స్ సిబ్బంది గణేశ్ మండపాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వినాయక మండపాల వివరాలను ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ట్యాబ్ల ద్వారా సంబంధిత గణేశ్ మండపాల ఫోటోలను తీసుకోవటంతో పాటు నిర్వాహకుల పూర్తి సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు, మండపం ఏర్పాటు, నిమజ్జనం ఏరోజు, ఎక్కడ చేస్తారనే వివరాలు, నిమజ్జన సమయం, రూట్ తో పాటు భద్రతా చర్యలపై పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా సమాచారం అందిన వెంటనే అప్లికేషన్ లోని లోకేషన్ ఆప్షన్ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతం సులువుగా తెలుసుకుని క్షణాల్లో చేరుకునేందుకు అవకాశం ఉంటుందని సీపీ తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్యాట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలే ఇతర మతాలను కించపరిచే పాటలు పెట్టవద్దన్నారు ఎలాంటి గొడవలు జరిగినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏవైనా సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

వరద బాధితులకు

# ఆర్థిక సహాయం



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన బాధితులకు సహాయార్థంగా వనపర్తి వరసక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సీఎం సహాయ నిధికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి 41195 విలువ గల చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు ఈ మేరకు వరద బాధితులకు సీఎం సహాయనిది ఆర్థిక అందించినందుకు వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ ను వర్తక సంగం వ్యాపారులను అభినందించారు. అలాగే వివిధ సంఘాల అసోసియేషన్లు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వరద బాధితుల సహాయం కోసం కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో పట్టణ వర్ధక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ గౌరవ అధ్యక్షులు కొత్ర రామకృష్ణ దోమశివ గార వ %శ% శి కొండ కిషోర్ వై వెంకటేష్ నుకల దినేష్ కే టీఎస్ వెంకటేష్ ఎస్ ఎల్ ఎన్ రమేష్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** జ్వరం లక్షణాలతో వచ్చే వారందరికీ రక్త నమూనాలు సేకరించి ఎలిజా పరీక్షలకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు ప్రతి గర్భిణిని గుర్తించి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల పేట మండలంలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ.డి.డి, ఏ.ఎన్.సి. రిజిష్టర్లను పరిశీలించిన కలెక్టర్ గోపలపేట మండలంలో ఉన్న మొత్తం గ్రామాలు, జనాభా ప్రతి నెల సుమారు ఎంతమంది గర్భిణీలు ప్రసవం చేస్తారు వంటి వివరాలు రాబట్టారు. మండలంలోని ప్రతి గర్భిణిని మొదటి త్రైమాసికంలోనే గుర్తించి క్రమం తప్పకుండా విద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రైవేట్ ఆసుప త్రికి కాకుండా ప్రభుత్వాసుప త్రిలోనే సాధారణ ప్రసవం జరిపించే విధంగా చూడాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదేవిధంగా మండల పరిధి లో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం లక్షణాలతో వచ్చే రోగులకు రక్త నమూనాలు సేకరించి ఎలిజా పరీక్షలకు పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడారు. అనంతరం గోపాల్పేట పాత తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. కొంత మరమ్మతులు చేయించి స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థకు ఇస్తే ఎలా ఉంటుందని అంచనా వేశారు. వ్యవసాయ రుణ మాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలి అంతకు ముందు గోపాల్ పేట మండలం ఎదుట్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు పంట రుణమాఫీ కానీ రైతుల కుటుంబ మ్యాపింగ్ చేస్తుండగా కలక్టర్ పరిశీలించారు. అక్కడికి విచ్చేసిన రైతులతో మాట్లాడి రుణ మాఫీ కాకపోవడా నికి ఉన్న ఇబ్బందులను పరిశీలించారు. వ్యవసాయ రుణమాఫీ జరగని రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలనీ సూచించారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సరిచేశాక డబ్బులు జమ అవుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ కలక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, గోపాల్ పేట తహసిల్దార్ తిలక్, మెడికల్ ఆఫీసర్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి



**మంథని టౌన్ సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రిరమ-సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన విరోచిత పోరాటాన్ని, నాటి దొరల ఆగడాలను, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసిన తీరును వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండా శంకర్, గొటికరి కిషన్ జి,కుడుదుల వెంకన్న, లైశెట్టి రాజు, శ్రీకాంత్ , ఎరుకల ప్రవీణ్ పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్, జాగృతి యాత్రను జయప్రదం చేయండి

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 10(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్,జాగృతి యాత్రను జయప్రదం చేయాలని బ్రహ్మకుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయం నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర గత నెల 31న కరీంనగర్ లో ప్రారంభమైందని, తిరిగి ఆదిలాబాద్ లో ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జాగృతి యాత్ర ఈ నెల 11 ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రానికి రానున్నట్లు తెలిపారు. మద్యపానం, మాదకద్రవ్యాలనుండి విముక్తి,ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు వీటిపై అవగాహన సదస్సు లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టరేట్లో దీనిపై ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# రైతులు బ్యాంకు ద్వారా అన్ని రకాల సేవలు పొందాలి

**కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ**



కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం న్యూస్ ) మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ పునఃప్రారంభోత్సవం కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తో కలిసి పాల్గొన్న మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అనంతరం బంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంకును రైతులందరూ సద్వినియోగం చేసుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా బ్యాంక్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సంఘం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసింది రైతులు బ్యాంకు ద్వారా అన్ని రకాల సేవలు పొంది బ్యాంకు మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని ఒకప్పుడు నష్టాల్లో ఉన్న కరీంనగర్ బ్యాంక్ ఈరోజు లాభాల బాటలో పయనిస్తుందని అలాగే నష్టాల్లో ఉన్న పోరండ్ల బ్యాంకు కూడా మీ అందరి సహకారంతో అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు.రైతుల బ్యాంక్ గా ఉన్న కెడిసిసిబి అభివృద్ధి కోసం ఒక శాసనసభ్యుడిగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పాతబజార్ హనుమాన్ దేవాలయంలో అన్నదానం



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం న్యూస్ ):** పాత బజార్ హనుమాన్ దేవాలయం లో నెంబర్ వన్ విగ్నేశ్వర మహారాజు వద్ద అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. సువర్చల హనుమాన్ అన్న ప్రసాద సేవా సమితి అధ్యక్షులు కార్యదర్శి మాడ రమేష్ ఆధ్వర్యంలో ఆది మల్లేష్ ఆధ్వర్యంలో గుడి ముందర అన్నదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయం పూజారి శ్రీధర్ అయ్య, విగ్నేశ్వర కమిటీ సభ్యులు కోల సంపత్,సాయిరి రాజు,సాయిరి సతీష్,కమటం వంశీ, సాయిరి హేమసాగర్, కోడూరి హరికృష్ణ, ఎలుగూరి మారుతి,వరికోలు శ్రీనివాస్,కమటం రామకృష్ణ, కళాసాగర్ ఆంజనేయులు, కోడూరి మహేందర్, లంబు శ్రీనివాస్, హనుమాన్ సేవతో సమితి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణా ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కాగజ్ నగర్ సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్ ):** కొమరం భీం జిల్లా 1969 తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణాలో ఉద్యమకారులను ఇప్పటివరకు గుర్తించకపోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ప్రతినిధి మార్ల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.సత్వరమే ప్రభుత్వం ఉద్యమకారులకు పింఛన్లు, గృహ వసతి, సమరయోధుల హోదా, వారి పిల్లలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు .లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# విఘ్నాలు తొలగించేది వినాయకుడు

**పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం న్యూస్ )** ఎక్కడ ఏ కార్యం చేపట్టిన మొదట వినాయకుడికే పూజలు చేయడం ఆనవాయితీ అని, వినాయకుడిని పూజించడం వల్ల విఘ్నాలు తొలగిపోయి అంతా మంచి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ పట్టణంలోని పలు వినాయక మండపాలను వెలిచాల రాజేందర్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తీగలగుట్టపల్లి, సరస్వతి నగర్, విద్యారణ్యపురి రోడ్ నెంబర్ వన్, శాస్త్రి రోడ్డు, ప్రకాశం గంజ్ టవర్ సర్కిల్, బోయవాడ, భగత్ నగర్ సర్కిల్, కిసాన్ నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయాచోట్ల మండపాల నిర్వాహకులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఆయా చోట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, పోరండ్ల రమేష్, సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, 48 డివిజన్ అధ్యక్షుడు గంగుల దిలీప్ కుమార్, మార్క రాజు, మాడిశెట్టి కిషన్, కట్ల జగన్, పాల్తేపు కిషన్, కీర్తి శ్రీనివాస్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత భారస నేతలకు లేదు

**హై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం ఇక స్పీకర్ నిర్ణయమే కీలకం కొరివి వేణుగోపాల్, ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు.**



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం న్యూస్ ):** పార్టీ పిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్, హరీష్ రావు, భారస నేతలకు లేదని కొరివి వేణుగోపాల్, ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు ఆరోపించారు. కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కొరివి వేణుగోపాల్ మాట్లాడుతూ భారాస తెలంగాణ లో రాజకీయాలను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. కోర్టు తీర్పును అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఈ సంస్కృతి కేసీఆర్ నుండే వచ్చిందన్నారు. అందుకే ఈ విషయం పై కేసీఆర్, కేటీఆర్, భారస నాయకులకు లేదన్నారు. అవసరమైతే డివిజన్ బెంచ్,కాకుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందన్నారు. .గతంలో కాంగ్రెస్,సీపీఐ,వైసీపీ, టీడీపీ నాయకులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుందని అవన్నీ దాచిపెట్టి తగుదునమ్మా అని నేడు నీతులు వల్లిస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ విషయంలో పార్టీ పెద్దలతోనూ, న్యాయ నిపుణులతోనూ చర్చించి దీనిపై తగు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఏదో సాధించామనుకుని సంతోషపడుతూ గోతికాడి గుంటనక్కలా లొట్టలు వేస్తున్నారని, ప్రకటనలు చేస్తున్నారని.. రాజకీయాలను భ్రష్టు పట్టించిందే తీరును ఖండించారు. హై కోర్టు తీర్పు పట్ల ఏదో సాధించామని సంబరాలు చేసుకోవడం కాదు. భారస హయాంలో మీరు తోడుకున్న బొందలో మీరే పడ్డారని దుయ్యబట్టారు. అయితే పార్టీ ఫిరాయింపులపై హై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని రాజకీయ పార్టీలకు అతీతంగా, రాజ్యాంగ బద్ధంగా స్పీకర్ వ్యవహరించవలసిన అవసరం ఉన్నదని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో నాయకులు బోయినపల్లి చంద్రయ్య, బాపురెడ్డి, నల్లాల శ్రీనివాస్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికొన్నత పాఠశాలే కానీ స్కూల్ అసిస్టెంట్లు లేరు.

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 10(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బేన మండలం, కైరగాం గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల 2004 కంటే ముందే ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమికోన్నత పాఠశాలగా అప్గ్రేడ్ అయినదీ కానీ ఈ పాఠశాల లో నేటి వరకు స్కూల్ అసిస్టెంట్లను నియమించ లేదు . నూతనంగా వచ్చిన జి ఓ . 25 బీ12-08-2021 ప్రకారం కూడా 0-100 పిల్లలు ఉంటే గణితం లేదా భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యులను ఇద్దరిని , ఇద్దరు భాష పండితులు నియమించాల్సి ఉన్నది కానీ జిల్లా కేంద్రానికి కేవలం 10కీ మీ దూరం లో ఉన్న పాఠశాల కు తీవ్ర అన్యాయం చేస్తున్నారు . గ్రామీణ విద్యార్థుల పట్ల దయవుంచి కొత్త ప్రభుత్వ ఆశయాల



మేరకు,విద్యా ప్రమాణాలు పెంచడానికి రాబోయే డీఎస్సీ నియమకాలలో ఈ పాఠశాల కు స్కూల్ అసిస్టెంట్లు నియమించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు సోమవారం రోజున ప్రజాప్రతినిధులు నిక్కొండ వెంకటరమణ ,తుమోజి వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రావులు జిల్లా విద్య శాఖ అధికారి పార్సి అశోక్ కు వినతి పత్రం అందజేశారు.

### సహకార సంఘం

## కార్యదర్శుల సస్పెండ్

**జిల్లా సహకార శాఖ అధికారి బి.సంజీవరెడ్డి**

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 10(నినాదం న్యూస్) సహకార సంఘాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను కోటపల్లి, కర్ణమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా సహకార శాఖ అధికారి బి. సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సహకార సంఘంలో ఎరువుల వ్యాపారం చేయకపోవడం, ఎరువుల దుర్వినియోగానికి పాల్పడి నగదును చెల్లించకపోవడం, సకాలంలో గన్నీ సంచుల రికన్సిలేషన్ ప్రక్రియ ముగించకపోవడం కారణంగా కోటపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి బి.రాజ్యానాయక్ ను పదవి నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. సహకార సంఘంలో సక్రమంగా ఎరువుల వ్యాపారం చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు కర్ణమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి సిహెచ్.ప్రశాంత్ ను పదవి నుండి తొలగించడం జరిగిందని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన ప క్షోత్సవాల పోస్టర్లను సిఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ శ్రావ ణ్ కుమార్ తో పాటు లైన్స్ క్లబ్ సభ్యులు ఆవి ష్కరించారు.నేత్రదానం చేయండి మరో ఇద్దరికీ కంటి చూపు అందించండి అనే నినాదం తో మం గళవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గె స్ట్ హౌస్ ఆవరణలో ఆటోలకు నేత్ర దానపక్షో త్సవాల పోస్టర్ స్టిక్కర్లను సీఐ, ఎస్ఐ తో పాటు లైన్స్ క్లబ్ సభ్యులు అంటించారు.ఈ సందర్భం గా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ జాతీయ నే త్రదాన పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు దేశవ్యాప్తంగా జ రుపుకుంటారని అన్నారు.అలాగే ఒక్కరి నేత్ర దానం ఇద్దరు అందులకు చూపును అందిస్తుం దని సూచించారు.అందత్వ నివారణ లో భాగం గా ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చే యండి మరో ఇద్దరికి కంటి చూపును అందించం డి అనే నినాదంతో నేత్రదానం యొక్క ఆవశ్య కతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య,మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్ సభ్యులు పూసాల సాంబమూ ర్తి,చకిలం వెంకటేశ్వర్లు,నాగమల్ల ప్రశాంత్ కు మార్,ఏనుగు నరేందర్ రెడ్డి,దేవల్ల నరేందర్,ఎ ర్రబెల్లి సుధీర్ రావు,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతిక చాకలి ఐలమ్మ

### రజక సంఘమండలాధ్యక్షుడు నిట్టూరి శ్రీనివా స్: సుల్తానాబాద్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు





సుల్తానాబాద్,సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్): సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతిక చాకలి ఐలమ్మ అని,మహిళా లోకానికి స్పూర్తి ప్రదాత నిలిచిందని రజక సంఘమండలాధ్యక్షుడు ని ట్టూరి శ్రీనివాస్ ఆమె సేవలను కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కూడలి లోని ఐలమ్మ విగ్రహం వద్ద 40 వ వర్ధం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమా నికి ముఖ్య అతిథిగా మున్సి పల్ చైర్ ప ర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు హాజరై,చిత్రపటా నికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనం తరం వారు మాట్లాడుతూ భూమి,భుక్తి,వెట్టి చా కిరి విముక్తి కోసం పోరాడిన ఏకైక మహిళ చాక లి ఐలమ్మ అని కొనియాడారు.నిజాంనవాబు కు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి మహిళ లోకానికి సుర్తిగా నిలిచిందనిఅన్నారు.అనంత రం రజక సంఘం మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మను తె లంగాణ తల్లి గా గుర్తించి 2021 సెప్టెంబర్ 26 నుండి ఆమె జయంతి ఉత్సవాలను నిర్వహి స్తోందన్నారు.ట్యాంక్ బండ్ పై విగ్రహం పెట్టాల ని,వరంగల్ జిల్లాని చాకలి ఐలమ్మ జిల్లాగా పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కా ర్యక్రమం లో బిరుదు సమతా కృష్ణ,మాజీ ఎంపి టిసి సూర శ్యామ్,రజక సంఘ పట్టణ అధ్యక్షు డు నిట్టూరి రాజేశం,మాజీ పట్టణ అధ్యక్షులు ని ట్టూరి మైస య్య,నిట్టూరి అంజయ్య,తోటపల్లి సంతోష్,నిట్టూరి కృష్ణ,నిట్టూరి ఓదెలు,మైలారం మధురయ్య,నిట్టూరి ఆనంద్,కొత్త కొండ శ్రీనివా స్,నిట్టూరిదీపక్, శంకర్,శీను,ప్రశాంత్,శ్రీనివాస్,శంకర్,హరీష్,మ హేష్,రజక సంఘ నాయకులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయ సమస్యలు పరిష్కరించాలి....

### కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాచూరి ప్రవీణ్ కుమార్..
### ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో శాతవాహన....



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** శాతవాహన విశ్వవిద్యాలయసమస్యలు పరిష్క రించాలి అని కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాచూరి ప్రవీణ్ కుమార్ తెలంగాణ కాంగ్రెస్ ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో శాతవాహన కార్యక్రమాన్ని ప్రారంభించి,కరీంన గర్ కు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మా ట్లాడుతూ శాతవాహన విశ్వవిద్యాలయంలో నె లకొన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అలాగే రెగ్యులర్ బీసీలను నియమించాలని, సె ల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని కోరా రు.పీహెచ్డీ నోటిఫికేషన్ విడుదల చేసి,నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని,ఎగ్జామి నేషన్ బ్రాంచ్ లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరి పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కా ర్యక్రమంలో పెద్దపల్లి ఏబీవీపీ నాయకులు,వి ద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు.

### 3వేల నగదు ఒక సెల్ ఫోన్ స్వాధీనం. ..కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు.

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా అనుమాన స్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని శాలవాడకు చెందిన పసునూటి రమేష్ (50) అనే వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు స్టేషన్కు తీసుకువచ్చి విచారించగా తాను గతంలో మూడు దొంగతనాలు చేశానని పోలీసులకు తెలిపినట్లు సిఐ తెలిపారు. నిందితుడి వద్ద నుండి 3000 రూపాయల నగదు ఒక సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# లీడ్ ఇండియా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ శిక్షణ

కరీంనగర్, సెప్టెంబర్10(నినాదం న్యూస్ )

ఏపిజె అబ్దుల్ కలాం స్థాపించిన లీడ్ ఇండియా యువ సాధికార ఉద్యమం నేడు లీడ్ ఇండియా-2047 నేతృత్వంలో సెప్టెంబర్ 13 నుండి 16 సెప్టెంబర్ 2024 వరకు నిరుద్యోగ డిగ్రీ, బి ఈడి లేదా పీజీ అర్హతలు కలిగిన యువతకు నాలుగు రోజుల పాటు హైదరాబాదులో ట్రేనింగ్ ఫర్ ట్రేనర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కరీంనగర్ లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, లీడ్ ఇండియా నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న యువత తిరిగి విద్యాలయాల్లో విద్యార్థినీవిద్యార్థులకు పలు అంశాల్లో శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఈ శిక్షణకు ఎంపికైన యువతకు నెలకు రూ 10,000 నుంచి రూ 15,000 వరకు గౌరవ వేతనం ఇవ్వబడుతుంది. ఉద్యోగసాధన నైపుణ్యాలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నైపుణ్యాలు, వ్యక్తిత్వం నిర్మాణ అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఈ అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకొని యువభారతావనిలో నైపుణ్యాలు పెంచి, ప్రపంచ దేశాల్లో భారత్ కీర్తిని ఇనుమడింపజేసే యజ్ఞంలో పాలుపంచుకోవాలని లీడ్ ఇండియా సహ-వ్యవస్థాపకులు డా: నల్లబోయిన సుదర్శన ఆచార్య సూచించారు. పేర్ల నమోదుకు సంబంధించిన పూర్తి వివరాలకు 89971 74794, 92473 01264, 99635 46666 సెల్ ఫోన్లలో సంప్రదించగలరని కోరారు.

# నినాదం ఎఫెక్ట్...



**మంథని సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్) ముత్తారం మండలంలోని గత కొద్దిరోజులుగా కరెంటు స్తంభం చుట్టు పిచ్చి మొక్కలు విద్యుత్ వైర్లకు చుట్టుకున్నాయి." అధికారుల నిర్లక్ష్యానికి నిలువు సాక్ష్యం "మంగళవారం కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే పిచ్చి మొక్కలను తొలగించారు. తమ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి వచ్చిన నినాదంకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.**

# గణపతి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ....



సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్): వినాయక చవితి పండగ నవరాత్రులలో భాగం గా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని 4 వ వార్డ్ జవహర్నగర్ గణపతి పూజలో పెద్దపల్లి నియో జకవర్గం బీ ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగో వార్డ్ మహిళలు దాసరి ఉష ను స్వాగతించి,శాలువా లతో ఘనంగా స త్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నా యకురాలు కొండా రజిత,అముదాల అరుణ తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడవి శ్రీరాంపూర్ లో మెగా హెల్త్ క్యాంప్



**మంథని సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటి , పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గురువారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ గీత రాణి బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తారం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అమరేందర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం ఆయుష్ శాఖ( హోమియో) డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం ఉంటుందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు సద్వినియోగ%శీ% చేసుకోగలరని కోరారు.

# వినాయక మండపాలను సందర్శించిన రామగుండం సిపి

**నవరాత్రి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలని.....**

**పండుగలు ఐక్యతతో జరుపుకోవాలని సి.పి.శ్రీనివాస్...**

**పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్)**



పట్టణ కేంద్రం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని,సోమవారం రాత్రి రామగుండం సి.పి.శ్రీనివాస్ సందర్శించారు.భద్రతా ఏర్పాట్లను పరిశీలించి గణేష్ మండప నిర్వహకులకు పలు సూచనలు తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో హెూంగార్డ్ స్థాయి అధికారులు నుండి ఉన్నత అధికారుల వరకు,వినాయక చవితి రోజు నుండి వినాయక నిమజ్జనం శోభయాత్ర రోజు చివరి విగ్రహం నిమజ్జనం చేసి ప్రజలు ఇంటికి వెళ్లే చేరేవరకు విధులు నిర్వహించాలని సూచించారు.అన్ని మతాలవారు ఐక్యతతో ఉంటూ అందరు కలిసి ప్రశాంతమైన వాతావర ణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు,ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ చేతన, ఏ.సీ.పీ.జి.కృష్ణ ,పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీ.ఐ.అనిల్ కుమార్,ఎస్ఐ లక్ష్మణ్ రావు ఉన్నారు.

# జాతీయఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత తాడూరికి ఘన సన్మానం



**మంథని సెప్టెంబరు 10 (నినాదం న్యూస్):** మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆప్తమిత్రుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితగా అవార్డు అందుకున్న తాడూరి సంపత్ కుమార్ ను ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెమోంటో, శాలువాతో మంగళవారం ఘనంగా సత్కరించినారు. అవార్డు వచ్చిన సందర్భంగా సోమవారం సాయంత్రం రేవంత్ రెడ్డిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం యైటింక్లయిన్ కాలనీకి చెందిన సంపత్ కుమార్ గత పదిహేనేళ్లుగా జల్లారం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవలే సిరిసిల్లా జిల్లా దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. సంపత్ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆప్తమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల గోల్ మాల్ పై మరోసారి సిఐడి విచారణ.

**సప్తగిరి హాస్పిటల్ లో విచారణ జరిపిన అధికారుల బృందం. .. సిఐడి అదుపులో నిధులు గోల్ మాల్ చేసిన వ్యక్తి?**

**విచారణ నిజమే ధృవీకరించిన హాస్పిటల్ యాజమాన్యం.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్)** ముఖ్యమంత్రి సహాయనిధి నిధుల దుర్వినియోగం పై గతంలో సంచలనం సృష్టించిన సిఐడి అధికారుల విచారణ, రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సిఐడి విచారణ మంగళవారం జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మరొకసారి సిఐడి అధికారులు విచారణ జరిపారు. గతంలో ఇదే హాస్పటల్ లో మేనేజర్ గా పని చేసిన సంతోష్ అనే వ్యక్తిని సిఐడి అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ జరిపినట్లు తెలిసింది. గతంలో సిఐడి అధికారులు సప్తగిరి హాస్పిటల్ కు విచారణ కొరకు రాగా హాస్పిటల్ యజమాన్యం అప్పటి




సిఐడి అధికారులకు పూర్తి వివరాలు అందించి మాకు తెలవకుండా ఇందులో పనిచేసిన మేనేజర్ తప్పుడు సంతకాలతో ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు మంజూరు చేయించు కున్నాడని అధికారులకు తెలిపారు. దానిపై మరోసారి మంగళవారం సిఐడి అధికారులు అప్పటి మేనేజర్ సంతోష్ ను సప్తగిరి హాస్పిటల్ కు తీసుకువచ్చి విచారణ చేపట్టినట్లు తెలిసింది. అనంతరం అతడిని వదిలి పెట్టారా లేక కస్టడి లోకి తీసుకున్నారా అనేది తెలియలేదు. ఈ విషయంపై హాస్పటల్ యాజమాన్యం ను వివరణ కోరగా సిఐడి అధికారులు వచ్చిన మాట వాస్తవమే అని గతంలో పనిచేస్తున్న మేనేజర్ సంతోష్ ను తీసుకొని వచ్చి విచారణ జరిపారని పూర్తి వివరాలు త్వరలోనే వాళ్ళు వెల్లడిస్తారని యాజమాన్యం తెలిపారు. మేము ఎలాంటి తప్పు చేయలేదని మా పేరును వాడుకొని కొంతమంది చేసిన తప్పుడు పనికి అధికారులు విచారణ చేస్తున్నారని యజమాన్యం తెలిపింది.

# టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ని కలిసిన ఎన్ఎస్యుఐ నాయకులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కరీంనగర్ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ లు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుండే క్రియాశీలక పాత్ర పోషించి అంచలంచలుగా ఎదిగిన మహేష్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ సరైన గుర్తింపు ఇచ్చిందని వారు అన్నారు. డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా 2018 సెప్టెంబర్ 18 న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్గా 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్



రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ–పీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్సీగా ఎన్నుకోబడ్డారు. ఇలా ఎన్ ఎస్ యు ఐ నాయకుని హెూదా నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. దాదాపుగా 35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా క్రమశిక్షణతో ఎల్లప్పుడూ పార్టీ సేవా కార్యక్రమాలు చేసుకుంటూ మరియు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద ప్రజాగాళాన్ని వినిపించుకుంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఒకటే జెండా ఒకటే జెండాగా పనిచేసుకుంటూ ఉన్నందుకు మహేష్ గౌడ్ కు మంచి గౌరవం దక్కిందని వారు తెలిపారు. మహేష్ కష్టాన్ని నిబద్ధత నీ దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమించడం ఆనంద దాయకంగా ఉందని మరియు పార్టీలో నిజాయితీగా కష్టపడ్డ వ్యక్తులకి ఏనాటికైనా తగిన గుర్తింపు వస్తుందని ఇదే స్ఫూర్తిగా తీసుకొని యువత అందరూ ఉత్సాహంతో పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్, ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు సమీర్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను పూజిస్తే సర్వపాపాలు నశించును

**మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్.**

**గౌడ వీధి గణపతి మండపం వద్ద గోమాతకు ప్రత్యేక పూజలు....**

**dŸTý²ïH u²<, ™d™|¼+‹sY 10 (“H <Š+ qÖ«dt):** గోమాతను పూజిస్తే సర్వపాపాలు నశించును అ ని మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేర కు గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గౌడ వీధి గణపతి మండపం వద్ద మంగళవారం గో మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహి ళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోమాతకు నవధాన్యాలు,పండ్లు, గడ్డి తినిపించి,గోమాత చుట్టూ ప్రదర్శనలు చేశారు.ఈ సందర్భంగా మా జీ సర్పంచ్ మాట్లాడుతూ సకల దేవతల స్వరూ పం గోమాత అని,గోమాతను పూజిస్తే సర్వ పా పాలు నశించునని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌ డ్ తో పాటు మంద రాజేశ్వరి,అంతటి రాజేశ్వరి ,మంద ఉమా,జాగిరి పద్మ,రవళి,బత్తినిఎల్లమ్మ ,సంధ్య,విజయ,సాత్విక, బత్తిని అనుషతో పా టు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నా రు.

# కేంద్రీకృత వంట గది విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి..

**ఏఐటియు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్.**

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 10(నినాదం న్యూస్) :** మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ , జిల్లా విద్య శాఖ అధికారి పార్సి అశోక్ లకు వినతిపత్రం అందజేశారు , ఈ సందర్భంగాఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని,గత 25 సంవత్సరాల నుండి సుమారుగా 54,000 మంది మద్యాహ్నం భోజనం కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ, స్కూల్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు ,కానీ ప్రభుత్వం వీరందరినీ శ్రమ దోపిడీకి గురిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు ఉద్యోగ భద్రత కోసం జీవోను విడుదల చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ,పీఎఫ్,బోనస్,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రూ.10000/- వేతనం చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని అన్నారు,మెనూ చార్జీలు రూ.25/- ఇవ్వాలని,కోడిగుడ్డు,గ్యాస్,వంట సరుకులు ప్రభుత్వమే ఇవ్వాలని,పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, మద్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాంతమ్మ,ప్రధాన కార్యదర్శి బుజ్జమ్మ,ఉపాధ్యక్షురాలు విజయ,లక్ష్మి,కోశాధికారి ఆశక్కతో పాటు మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు



# తెలంగాణ తెగువను, పోరాట స్ఫూర్తిని, ప్రపంచానికి చాటి చెప్పిన, వీరనారి కంచె ఐలమ్మ

## ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి అవసరం - ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల సెప్టెంబర్ 10( నినాదం న్యూస్):** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర మహిళా కంచే ఐలమ్మ అని శాసన సభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం 39వ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తాలో ఉన్న ఆమె విగ్రహానికి, ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శిం చిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి. భావితరాలకు అవసరమని, ఆ మహనీయురాలి చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉందని అన్నారు. తెలంగాణ వీర



వనిత చాకలి ఐలమ్మ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, శైలజ ఆగిరెడ్డి, దేవర వెంకట రెడ్డి, వీరేందర్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మధ్యల శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, అబ్దుల్ గాని, మల్లేష్, రమేష్ గౌడ్, ఎల్లేష్, శ్రీరామ్, శివ, కృష్ణ, రవి, వెంకట్, శ్రీనివాస్, రాజేష్, పరమేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# కంచె ఐలమ్మ ఆశయాల కోసం కొనసాగిస్తాం

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులు



**చేవెళ్ల, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** తెలంగాణ తెగువ పోరాట పటిమ, భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, కంచె ఐలమ్మ పోరాట స్ఫూర్తి, నేటి తరానికి అవసరమని ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్ అన్నారు. కంచె ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ భూమి,భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేశారు. నిజాం రాజ్యానికి వ్యతిరేకంగా,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారు. కౌలు భూమిలో తాను పండించిన పంట ను, దేశ్ ముక్ రేపాక రాంచంద్రరెడ్డి తన అనుచరులతో తరలించుకు పోవడానికి ప్రయత్నించగా వారిని తరమి కొట్టారు. ఇదే సాయుధ పోరాటానికి నాంది పలికింది."బాచాన్ కాల్మోక్త" అనే బతుకుల ను మార్చడానికి ఐలమ్మ తన జీవితాన్ని త్యాగం చేశారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుక ణిక, మాహిళలకు స్ఫూర్తి నిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రంగారెడ్డి జిల్లా భ ఉపాధ్యక్షులు తేరుపల్లి ప్రవీణ్, మైలారం సుబ్రహ్మణ్యం, జిల్లా కోశాధికారి యంజాల వినోద్,చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లేపల్లి శ్రీనివాస్, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి కావలి గణేష్, లక్షన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ ఎస్ఓటి పోలీసుల ఆపరేషన్

**శేరిలింగంపల్లి జోన్ న్యూస్ (నినాదం):** ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సిట్ నెంబర్ 17 వద్ద గంజాయి తరలిచే ముఠా లోని ఐదుగురు నిందితులను పట్టుకున్నాం సచిన్ ఠాగూర్ సింగతో పాటు వినోద్ అనే వ్యక్తలు ఈ ముఠా లో కీలక నిందితులు ఇద్దరూ కలిసి గత ఐదు సంవత్సరాలుగా గంజాయి విక్రయిస్తున్నారు..ఇద్దరు గంజాయిని అరకులో కొని ఉత్తరప్రదేశ్ తో పాటు మహారాష్ట్రలో విక్రయిస్తున్నారు అరకులో రాజు అనే వ్యక్తి దగ్గర గంజాయి కొని ఉత్తరప్రదేశ్ లోని ప్రతాప్ ఘడ్ జిల్లా కు తరలిస్తారు , ప్రతాప్ ఘడ్ లో గంజాయిని అమిత్ సింగ్ అనే వ్యక్తి రిసీవ్ చేసుకుంటాడు, అతని ద్వారా ఉత్తరప్రదేశ్లోని పలు ప్రాంతాలతో పాటు మహారాష్ట్రకు గంజాయి చేరుతుంది సచిన్ సింగ్ ఉత్తరప్రదేశ్లో సునీల్ సింగ్ అనే వ్యక్తితో ఒక కంట్రీమేడ్ వెపన్ కొన్నాడు అరకు నుండి గంజాయి తరలింపు కోసం ముంబై నుండి మరో ముగ్గురిని రప్పించాడు, నదీమ్ సలీంతో పాటు మరొక వ్యక్తిని ముంబై నుండి గంజాయి సప్లై కోసం సచిన్ రప్పించాడు, తరువాత నదీమ్ సలీం తో పాటు మరొక వ్యక్తి ఏడవ తేదీ విజయవాడ వచ్చారు, వస్తూ వస్తూ ముంబై నుండి రెండు కార్లను తీసుకొచ్చారు.. అక్కడినుండే



కార్లు ఏడుగురు అరకు వెళ్లారు , అరకులో రాజు వద్ద 254 కేజీల గంజాయినీ కొని కారులో హైదరాబాద్ మీదుగా తరలించే ప్రయత్నం చేశారు అందులో ఒక వాహనానికి ఒరిస్సా నెంబర్ ప్లేట్ తగిలించి అందులోని మొత్తం గంజాయి ప్యాక్ చేసి తరలించారు మరొక వాహనం ఎంజాయ్ తరలించే వాహనానికి ఎస్కార్ట్ గా ముందు వెళ్తుండగా ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సెట్ నెంబర్ 17 వద్ద గంజాయిని వేరొక వాహనంలో తరలించే ప్రయత్నం చేశారు అదే సమయంలో స్థానికులు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించడంతో సకాలంలో పోలీస్ లు చేరుకొని ఐదుగురును అదుపులోకి తీసుకున్నాం మరో ఇద్దరు పరారీలా ఉన్నారు , ఉదయం నుండి ఫైరింగ్ జరిగింది అని వార్తలు వస్తున్నాయి . వాస్తవానికి నిందితులను పట్టుకునే క్రమం లో ఎలాంటి ఫైరింగ్ జరగలేదు సీజ్ చేసిన గంజాయిని కిలో 38000 చొప్పున కొన్నారు.. మొత్తం 88 లక్షల విలువ ఉంటుంది ఐదుగురిని కోర్టులో హాజరపరచుతం. ఇద్దరి కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసిన సైబరాబాద్ పోలీస్‌లు నిందితులను కష్టడిలోకి తీసుకొని గత నేర చరిత్రపై దర్యాప్తు చేస్తాం మూడు నెలల్లో మూడుసార్లు అరకు నుండి నిందితులు గంజాయి అయిన రవాణా చేశారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ హాస్టల్లో సీట్ల భర్తీకి ఈనెల 12న స్పాట్ కౌన్సిలింగ్

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జోనల్ అధికారిణి నిర్మల



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల భర్తీకి సంబంధించి ఈనెల 12న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ అధికారిణి నిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024%-%20 25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతిలో మిగులు సీట్ల భర్తీకి ఈనెల 12వ తేదీన స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న అతికొద్ది సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి కేవలం అర్హత కలిగిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 12వ తేదీన ఇస్నాపూర్ పాఠశాలలో నిర్వహించే కౌన్సిలింగ్కు హాజరు కావాలని దీనిలో 2024-20-25 లో వీజీ సెట్, బీఎల్వీ సెట్ పరీక్షలు రాసిన వారికి ప్రథమ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని నిర్మల తెలిపారు. ఈ మేరకు అప్లికేషన్లు 12వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని.... స్పాట్ అడ్మిషన్లు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 9 గంటలకు కౌన్సిలింగ్ కేంద్రానికి హాజరుకావాలని అధికారిణి నిర్మల స్పష్టం చేశారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారంకై పోరాడుదాం: కీలుకాని లక్ష్మణ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్) :** సిపిఎం కుత్బుల్లా పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు సూరారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలు, జాకీర్దారులను ఎదురొడ్డి నిలబడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దొరకు అయన గుండాలకు భయపడకుండా కమ్యూనిస్ట్ పార్టీ అండతో మల్లు స్వారాజ్యం, భీంరెడ్డి నర్సింహా రెడ్డి, నాయకత్వం లో చాకలి (చిట్యాల)ఐలమ్మ తను పండించిన పంటను దక్కించుకోవడం కోసం చేసిన పోరాటం అమోఘమైనదని గుర్తు చేశారు. ఐలమ్మ స్ఫూర్తి తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఈ దేవదానం, ఖలీల్, శ్రీనివాస్, దుర్గా నాయక్, మల్లేష్, మహారాజ్, జహీర్, మడేలా ప్రజా రజక సేవ సంఘం నాయకులు మణికొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వీర వనిత, చాకలి ఐలమ్మ

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనమైన నివాళి

**చేవెళ్ల సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** ప్రపంచానికి తెలంగాణ తెగువను పోరాట పటిమను చాటి చెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ ప్రతి ఒకరికి స్ఫూర్తిదాయకమని ఏమైందమ్మా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చేవెళ్ళ పట్టణ కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తాలో ఉన్న ఆమె విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో తన పోరాట పటిమను ప్రపంచానికి చాటి చెప్పిన దీరమని చాకలి ఐలమ్మ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం భూ సమస్యని ప్రధానంగా చేసుకొని, ప్రజా పోరాటాలతో ప్రజలను సంఘటితం చేస్తూ రజాకారుల గుండెల్లో రైలు పరిగెత్తించిన వీరనారి అని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి, పటిమ నేటి యువతరానికి ఎంతో అవసరమని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలో ఉన్న చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది

# వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం: అమ్మని ఫౌండేషన్



**ఖైరతాబాద్:సెప్టెంబర్ 10(నినాదం న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన ఆస్తి నష్టం అక్కడక్కడ ప్రాణ నష్టం కూడా సంభవించింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ యంత్రాంగాలు చేస్తున్న సహాయానికి రెండు రాష్ట్రాల్లోని స్వచ్ఛంద సంస్థలు తోడై బాధితులకు అండగా నిలవడం అభినంద నీయం. ఈ క్రమంలో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అమ్మని ఫౌండేషన్ వరద బాధితులకు అండగా నిలబడటానికి స్వయంగా రంగంలోకి దిగి ఆపన్నులకు సహాయం హస్తం అందించారు. అమ్మ నీ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అమ్మని మలుగు వారి బృందంతో గత నాలుగు రోజులుగా విజయవాడ మహబూబాబాద్ ఖమ్మం వైరాలలో వరద బాధితులకు ఆపన్న హస్తం అందించారు. గత మూడు రోజులుగా విజయవాడ ఖమ్మం మహబూబాబాద్ లలో వరద బాధితుల చెంతకు వెళ్లి స్వయంగా నిత్య వసర వస్తువులు దుప్పట్లు తదితర అవసరా లను అందజేశారు. దీనిలో భాగంగా మంగళ వారం వైరా నియోజకవర్గంలో అమ్మనీ ఫౌండే షన్ వారి సహాయ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మని ఫౌండేషన్ చైర్మన్ అమ్మని మలుగు,ఆమె బృందానికి అభినందన లు తెలియజేశారు. హైదరాబాదు నుండి వచ్చి వరదల కారణంగా సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వారికి అమ్మని మలుగు ఒక తల్లిలా అండగా నిలబడ్డారని ప్రశంసించారు. నిరాశ్రయులైన బాధితులకు, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు బ్రెడ్లు బిస్కెట్లు వాటర్ బాటిల్లు అందజేశారు. మానవసేవే మాధవ సవ అని నమ్మే ప్రతి ఒక్కరూ ఇటువంటి ఆపత్కాలంలో బాధితులకు అండగా నిలబడటం నిజమైన మానవీయత అనిపిస్తుందని ఎమ్మెల్యే రామచంద్ర మాలోత్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మని ఫౌండేషన్ బృందానికి చెందిన వెంకటరెడ్డి, అక్బర్, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాకు అన్ని అనుమతులతో మెడికల్ కళాశాల ఏర్పాటు

- గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొబ్బరికాయలకే పరిమితం అయ్యిందిద- ఎనిమిది నెలల్లో నియోజక వర్గానికి మెడికల్ కళాశాల - ఢిల్లీలోని కేంద్ర మెడికల్ బోర్డ్ తో చర్చించి అనుమతి తెచ్చాము - 2024-2025 విద్యాసంవత్సరానికి తరగతులు ప్రారంభం అయ్యేల చర్యలు చేపడ్తాం - మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 10(నినాదం న్యూస్):** మెదక్ నియోజక వర్గంకు మంజూరు అయిన మెడికల్ కళాశాల అనుమతిపై పలు పార్టీల నాయకులు చేసిన ఆరోపణలు బెడిసే కొట్టేలా మెదక్ నియోజక వర్గంకు మంజూరు అయిన మెడికల్ కళాశాలకు అనుమతి లభించిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ కు మంజూరు అయిన మెడికల్ కళాశాల అనుమతి విషయమై ప్రత్యేకంగా చొరవ చూపడమే కాకుండా ఢిల్లీలోని కేంద్ర మెడికల్ బోర్డుతో చర్చించి అనుమతికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేశామని పేర్కొన్నారు. అదే విధంగా 2024-2025 విద్యా సంవత్సరానికి తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపడ్తామని పేర్కొన్నారు. అదే విధంగా గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం మెదక్ నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని ఆయన ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వం పదేండ్లుగా మెదక్ కు దగా చేసింది తప్పా ఒరగబెట్టింది ఏమిలేదని ఆయన అన్నారు. మెడికల్ కళాశాల విషయంలో గత పదేం డ్లుగా మంత్రులు, ఎమ్మెల్యేలు కొబ్బరికాయలు కొట్టడం తప్ప... చేసింది ఏమిలేదని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలే అయినా మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించామని ఆయన అన్నారు. అదే విధంగా మెదక్ నియోజక వర్గంకు మంజూరు అయిన మెడికల్ కళాశాలకు అనుమతి లభించడం మెదక్ నియోజక వర్గ ప్రజలకు శుభపరిణామం అని ఆయన తెలిపారు. మెడికల్ కళాశాల వల్ల ఇక్కడి ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రజలకు అండ ఎర్రజెండా

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు




**కోదాడ(అనంతగిరి), సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రజా పోరాటాల ద్వారా పరిష్కారం అవుతాయని ప్రజలకు అండగా ఎర్ర జెండా ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.స్థానిక అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ వెంపటి శ్రీను అధ్యక్షతన మంగళవారం మహాసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... పేదల కోసం పేద ప్రజల కోసం అనునిత్యం పోరాటాలు చేసేది కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండా సిపిఎం అని వారన్నారు. ప్రజా సమస్యలె ధ్యేయంగా ఎర్రజెండా పనిచేస్తూ ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజా ఉద్యమాలు చేస్తుందని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి కొన్ని మాత్రమే అమలు చేస్తుందని వారన్నారు. రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఎలాంటి శరత్ లేకుండా రుణమాఫీ చేయాలని, అవసరం లేని అంశాలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు అట్లాగే ఉన్నాయని ఉచిత గ్యాస్ కనెక్షన్ ,కరెంటు, రేషన్ కార్డుల విషయాల్లో ప్రజల సతమతమవుతు న్నారని వారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలు చేస్తారని వారు అన్నారు. అనంతరం అమీనాబాద్ గ్రామ పార్టీ శాఖ కార్యదర్శిగా సాది కోటేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ యొక్క మహాసభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు జుట్టుకొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య ,కే చిన్న వెంకటేశ్వర్లు, సాదే శ్రీనివాసరావు ,షర్టు అర్జున్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

## నూతన టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ లిశ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్లి గారిని హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లిగాలి అనిల్ కుమార్ .లి ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి జైపాల్ రెడ్డి



**జగిత్యాల,సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని వైద్య అధికారి జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జగి త్యాల మండలం కల్లెడ ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పనపేటలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య పరీక్ష నిర్వ హించి అవసరమైన వారికి టెస్టులు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్వాతి, పి హెచ్ సి పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దోమల నివారణకు నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారు.

## జూబ్లీహిల్స్ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 10(నినాదం న్యూస్) :** శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో జూబ్లీహిల్స్ కాలనీలోని ఆది పూజల దేవుడు శివపార్వతుల ముద్దుల తనయుడు గణనాథుడికి మూడవ రోజు సోమవారం నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.పిల్లలు పెద్దలు నిలువెత్తు గణపతిని దర్శించుకుని ప్రార్థనలు చేశారు.రాత్రి చిన్నారులు సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చెన్నగోని అంజయ్య, చెన్నగోని బాలరాజు, కుర్నాల వెంకటేష్, గంగాపురం నరహరి, చేవెల్లి నరసింహ,బాతరాజు వెంకటేష్, బాతరాజు మహేష్,పల్లపు కృష్ణ,చేవెల్లి మల్లేష్,బాతరాజు శేఖర్,లగ్గోని ఉపేందర్,భరత్, వినోద్,మురళి,శివ, శ్రీకాంత్, ఆకాష్,జి.సాయిదీప్ శబరి కాలనీ మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలను కాపాడుకోవచ్చు

## - ఏరువాక కేంద్రం ప్రాంతీయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు : భూపాలపల్లి జిల్లాలో పర్యటన

**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో, సెప్టెంబర్ 10 (నినాదం):** ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి, పత్తి, మిరప పంటలను కాపాడుకో వచ్చని ఏరువాక కేంద్రం ప్రాంతీయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తో కలిసి జిల్లాలోని చిట్యాల, రేగొండ, భూపాలపల్లి, గణపురం మండలాల్లో క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్శనలో వివిధ పంటల గురించి సూచనలు చేశారు.

**పత్తి :** పంట పూత, కాత దశలో ఉన్నదని, ఇటీవల కురిసిన వర్షాలకు పేను బంక, పచ్చ దోమ లాంటి రసం పీల్చు పురుగులు అన్నీ కూడా వర్షానికి కొట్టుకుపోయాయి. పత్తి చేలల్లో నీటి నిల్వలు వల్ల వేరు కుళ్ళడం లేదా కాండం కుళ్ళే అవకాశం ఉందని, దీని నివారణకు బ్లైటాక్స్ లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే వర్షాలు తగ్గిన తర్వాత పత్తిలో పచ్చ దోమ ఉధృతి పెరిగే అవకాశం ఉందని, నివారణకు డైఫెన్తురాన్ 1.25 గ్రామ్స్ లేదా ఎసిఫేట్ 1.5 గ్రామ్స్ లేదా ఫిప్రోనీల్ 2 %ఎశ్రీ% ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. నీటిముంపుకు గురి అయిన పత్తికి ముందుగా కాలువల ద్వారా నీటిని తీసివేసి ఒక ఎకరానికి 2 కిలోల 19:19:19 లేదా 13:0:45 పిచికారి చేయాలి. అలాగే ఈ వర్షాలకు పూత, కాత రాలి ఉన్నట్లయితే పూత నిలుపుకోవడానికి అలాగే చెట్టు పెరుగుదల కోసం ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ వెంటనే వేసుకోవాలి. జిల్లాలో సాధారణంగా 25 వేల నుంచి 30 వేల ఎకరాల మిరప పంట సాగవుతున్నదని, ఇప్పటికే రైతులందరూ 90శాతం మిరప నాట్లు వేయడం జరిగింది. వర్షాలకు అక్కడక్కడ కాండం కుళ్ళు, ఆకు మచ్చలు రావడం జరిగింది. దీని నివారణకు ఫాంటిక్ ఎం ను 3 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు తడిచేటట్టుగా పిచికారి చేసుకోవాలి.

**వరి:** జిల్లాలో 90 వేల ఎకరాలలో వరి పంట వేయడం జరిగింది.. ప్రస్తుతం పిలకలు వేసే దశలో ఉంది. ఈ వర్షాలకు వరికి ఎలాంటి చీడపీడలు లేకుండా ఉంది కానీ వర్షాలు తగ్గిన తర్వాత ఎదుగుదల లేని వరి పంటకు పై పాటుగా ఎకరాకు 35 కిలోల యూరియా వేసుకోవాలి. ముందుగా నాటుకున్న పొలాలు పొట్ట దశలో ఉన్నాయి కాబట్టి వాటికి చివరి దశ ఎరువులు వేసుకోవాలి. ఇందుకు 35 కిలోల యూరియాతో పాటు 20 కిలోల పొటాష్ వేసుకోవాలి. ఇతర పంటలు కూడా వర్షాల వల్ల తెగుళ్లు వచ్చే ప్రమాదం ఉంది. శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో ఏరువాక కేంద్రం వరంగల్ కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ నాగభూషణం, డాక్టర్ మధు, జిల్లా ఉద్యానవనాధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారులు వాసుదేవ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



# పి.వి స్మృతి కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

## - ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**భీమదేవరపల్లి సెప్టెంబరు10 (నినాదం న్యూస్):** నూతనంగా నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం, యాంపి థియేటర్, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడా స్థలం, విగ్రహాలు, తదితర పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నాణ్యతగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర లోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులను, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు, సలహాలు చేశారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పివి విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసిప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం వంగరలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని ఎక్స్ రే యంత్రం పనిచేయకపోవడంతో దానిని మరమ్మతు చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అదేవిధంగా భీమదేవరపల్లి లోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ విద్యాసంస్థలోని తరగతి గదులు, కిచెన్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మతు, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్తు పనులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందిస్తే సంబంధిత పనులను పూర్తి చేసేందుకు నిధులను విడుదల చేసేందుకు చర్యలు చేపడతానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఈవో వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో వీరేశం సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# లక్ష్మీ ఇన్ క్లేవ్‌లో ఏర్పాట్లు చేసిన గణేశుని దర్శించుకున్న సిఐ

**అల్వాల్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని లక్ష్మి ఇన్క్లేవ్ లోఏర్పాటుచేసిన వినాయకుడికి కాలిని వాసుల ఆహ్వానం మేరకు సిఐ రాహుల్ దేవ్, డి ఐ రాజేందర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజేష్ ,జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు



# ఘనంగా చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతి

**అల్వాల్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్):** చిట్టాల చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. అల్వాల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఈ సేవ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ,ప్రపంచానికి తెలియపరిచిన వీర వనిత అని ఆమె తెలిపారు. ఆమె అడుగుజాడల్లో నడవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో రజకులు కే స్వామి, సురేష్ సోమయ్య, భీమమ్మ ,నాయకులు మల్లేష్ గౌడ్ అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, రాపర్తి చంద్రశేఖర్ , యాదగిరి గౌడ్ చరణ్ గిరి ,హనుమంతు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలు,హెూమాలు.. అన్నదానాలు

**వెల్గటూర్,సెప్టెంబర్10 (నినాదం న్యూస్):** వినాయక నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా మండలంలో ఎక్కడ చూసిన గణనాథుని స్మరణ వినిపిస్తోంది. నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. పలు మండపాల వద్ద గణపయ్యకు 108 నైవేద్యాలు ప్రసాదాలతో పూజలు చేశారు. అన్ని గ్రామాల్లోని గణపతి మండపాల వద్ద కుంకుమ పూజలతో స్వామి వారిని పూజించారు.వాడ వాడలా అన్నదానాలు, కుంకుమ పూజలు, 108 రకాల నైవేద్యాలతో బొజ్జ గణపయ్య కు భక్తులు విశిష్ట పూజలు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం న్యూస్):** మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆమె విగ్రహానికి యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండి మల్లన్న యాదవ్ పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా బండి మల్లన్న యాదవ్ మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వనిత మన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఆమె ఆశయాలు ముందుకు తీసుకపోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్యారు, బండారుపల్లి సంపత్, రజక సంఘం నాయకులు గంగాధర రాజు,మారాజు కనకరాజు,బైండ్ల సదానందం, లొల్లి శివ, కోహెడ రమేష్ తదితరులు లు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

## 12 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు 5 మొబైల్ ఫోన్స్ స్వాధీనం - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** అంతరాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు ఈ మేరకు ఆయన జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు తెలిపారు. వారి నుండి 12 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు 5 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చెసుకున్నట్లు తెలిపారు. ఎస్పీ కథనం ప్రకారం ఎడమలపల్లి సాయి కుమార్, తుడుం సాయి తేజ, కందుల అరుణ్,ఎడపెల్లి సాకేత్, పాల రాజు కుమార్, మరో వ్యక్తి అఖిల్ అనే నిందితుడు పరారీలో ఉన్నాడని ఎస్పీ వెల్లడించారు. కొడిమ్యాల ఎస్ ఐ అతని సిబ్బంది కలిసి మంగళవారం పూడూర్ గ్రామం శివారులో జాతీయ రహదారి పక్కన ఐదుగురు వ్యక్తులు గుమిగూడినట్లు సమాచారంతో అక్కడికి వెళ్లి వారిని పట్టుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద నుంచి 12 కిలోల గంజాయి, రెండు బైక్‌లు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారని, గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్.ఐ సందీప్, కొడిమ్యాల, హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కానిస్టేబుల్ లు తిరుమల్,రాజు,వినోద్, మల్యాల సీ.ఐ నీలం రవి, డి.ఎస్.పి. రఘుచందర్,డీఎస్పీ లను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినదించి నగదు రివార్డ్ అందజేసారు.



# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ మార్గదర్శకం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్ ): తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ మార్గదర్శకమని, ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిం దని, వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, బడుగు బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి సభలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు, రజక వృత్తిదా రుల సంఘం జిల్లా అధ్యక్షులు తంగల్లపెల్లి వెంకటేశం, కమిటీ సభ్యురాలు తడిగొప్పుల భాగ్య, జిల్లా రజక సంఘం అధ్యక్షులు సంగెం లక్ష్మణ్, తెలంగాణ రజక సమితి జిల్లా అధ్యక్షులు తంగళ్ళపెల్లి బాపు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఆందోళనలను పక్కదారి పట్టించేందుకే హైడ్రా పేరుతో హైడ్రామా

## జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్)** : వనపర్తి జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో సభ్యత్వ ఇన్చార్జి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక నాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సభ్యత్వ నమోదు లో భాగంగా ముఖ్యఅతిథి జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయించాలని గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మద్దతుగా వనపర్తి అసెంబ్లీలో 63,000 మంది బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేశారని ప్రతి ఓటరు కూడా బిజెపి ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉండేలా బూత్ లెవెల్, శక్తి కేంద్రం ఆ పై స్థాయి నాయకులం దరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలు మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ నాలుగు వారాల్లోగా తేల్చకపోతే తామే చర్య తీసుకుంటామని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని పార్టీలు మారిన ఎమ్మెల్యేలను ప్రజలు రాళ్లతో కొట్టాలన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో కండువా వేసి పార్టీలో చేర్చుకుంటున్నారని మరి ఇప్పుడు ఎవర్ని రాళ్లతో కొట్టాలో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని బిజెపి డిమాండ్ చేస్తుందని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పీఠికలను చేతిలో పట్టుకొని తిరిగితే సరిపోదని రాజ్యాంగాన్ని అనుసరించి పార్టీలు మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించి ఎన్నికలకు వెళ్ళే సత్తా రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డికి ఉందో లేదో తెలియజేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. హైడ్రా విషయంలో బిజెపి పార్టీ స్పష్టమైన నిర్ణయంతో ఉన్నదని చిన్న చిన్న ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తున్న పేదల ఇల్లు కుల గొట్టడం బిజెపి వ్యతిరేకిస్తుం దని ఆకాశ హార్మ్యాలు, కాలేజీలు,ఫామ్ హౌజు లు నిర్మించుకున్న బడా బాబుల పైన తీసుకున్న చర్యలను బిజెపి స్వాగతిస్తుందని కెసిఆర్ ప్రభుత్వంలో కూడా మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో ఎన్ కన్వెన్షన్ సెంటర్ అక్రమ నిర్మా ణాలని తేల్చి ఒకటి అర కూల్చివేసి కెసిఆర్ కుటుంబీకులను కలిసి సెటిల్మెంట్ చేసుకుంటే కూల్చివేతలు ఆగిపోయాయని, సీఎం రేవంత్ రెడ్డి కూడా కొన్ని నిర్మాణాలు కూల్చివేసి భయభ్రాం తులకు గురి చేసి సెటిల్మెంట్ చేస్తున్నాడని,నేటికి కూడా రుణ మాఫీ 50% కాకపోవడంతో రైతులు బ్యాంకుల వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని మేడ్చల్ జిల్లాల్లో సుధాకర్ రెడ్డి అనే రైతు మాఫీ కానందుకే ఎమ్మార్వో ఆఫీసు ముందు మెట్లకు ఉరిపోసుకొని చనిపోయాడని రుణమాఫీ కాని రైతుల ఆందోళనలను పక్కదారి పట్టించేందుకే హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభు త్వం హైడ్రామా నడిపిస్తున్నారని తీవ్రంగా విమ ర్శించారు. సమావేశంలో నాగర్ కర్నూల్ పార్ల మెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ జిల్లా సభ్యత్వ ఇంచార్జి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్య లు సబిరెడ్డి వెంకట్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా ఉపాధ్యక్షులు బి కుమార స్వా మి ఏ సీతారాములు సుమి త్రమ్మ కార్యదర్శులు ఎం చెన్నయ్య కే శివారెడ్డి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని రాధా రాజశేఖర్ గౌడ్, రవి నాయక్ రాఘవేందర్ గౌడ్ గంధం ప్రవీణ్ మహిళా మోర్చా మాజీ అధ్యక్షు రాలు వారణాసి కల్పన పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ విక్రమ్ మండల అధ్యక్షులు కావలి తిరుపతయ్య బుచ్చి బాబు గౌడ్ అజయ్ గౌడ్ విష్ణువర్ధన్ నారాయణ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ (నినాదం న్యూస్)** చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ ఆనాటి దేశ్ ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని, మహిళలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే, మరోవైపు అమ్మ లాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలని పేర్కొన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రజాకార్ల కాలంలో రైతుల పట్ల, మహిళల పట్ల జరిగిన దౌర్జన్యాలకు ఎదురొడ్డి కొట్లాడారని, ప్రజల్లో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడటంలో స్ఫూర్తిని నింపారని కొనియాడారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులను ఎదుర్కొన్నదని అన్నారు. నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. సంఘ నాయకులు, అధికారులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం. నగేష్, బి.సి. సంక్షేమ శాఖ అధికారి బి సుబ్బా రెడ్డి, సంఘం నాయకులు పాలకొండ సత్యనారాయణ, టి. ఆంజనేయులు, జి.జే .శ్రీనివాసులు, శ్రీనివాసులు, డి. చంద్ర శేఖర్, గంధం నాగరాజు, ఆంజనేయులు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతికుంట చెరువు తూము

# మరమ్మతులు పనులు పూర్తి...



**బెల్లంపల్లి సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం 25వ వార్డులోని జాతికుంట చెరువు తూము మరమ్మతుల పనులు సంబంధిత,అధికారులు స్థానికులు సంయుక్తంగా మంగళవారం పూర్తి చేశారు.బారి వర్షాలకు చెరువు నిండి ప్రమాదకరంగా మారి చెరువు తెగే ప్రమాదం ఉందని,దీంతో సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గత మూడు రోజుల క్రితం చెరువును సందర్శించి బెల్లంపల్లి మున్సిపల్ అధికారులకు,ఆర్ డి ఓ,ఇరిగేషన్ డిఈ,ఎఈ,రైల్వే అధికారులకు తూము మరమ్మతులు చేసి నీటిని వదలాలని ఆదేశించారు.అధికారులు,సిబ్బంది స్థానికుల సహాయంతో జాతికుంట చెరువు తూముకు మరమ్మతులు చేసి నీటిని వదిలారు.జాతికుంట చెరువు తూముకు మరమ్మతులు చేసి నీటిని వదలి వరదల ప్రమాదం నుండి తమను విముక్తి చేసినందుకు 25,9వ వార్డుల ప్రజలు ఎమ్మెల్యే ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ,మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసరావు,కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్,పట్టణ మాజీ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్,25,9వార్డుల కౌన్సిలర్ లు సుజాత,రాములు నాయక్,నాయకులు రొడ్డ శ్యాం,రొడ్డ శారద,సత్యనారాయణ,రాజయ్య, పాషా,వేముల రామచందర్,శ్రీనివాస్,పలువురు ఇరిగేషన్,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్బిఐ90 క్విజ్ పై అవగాహన సదస్సు



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్):** భారత రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటై తొంబై సంవత్సరాలు కావస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేక క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.ఈ క్విజ్ కార్యక్రమంపై మంగళవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంక్ ,కళాశాల కెరీర్ కౌన్సిలింగ్ విభాగాల ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఈ క్విజ్ లో పాల్గొనడం ద్వారా విలువైన బహుమతులు గెలచుకోవడంతో పాటు పోటి తత్వం పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కౌన్సిలర్ ఎస్.శ్రీకాంత్ ఆర్బిఐ90 క్విజ్ గురించి విద్యార్థులకు వివరించారు.కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జి డా.లక్ష్మినరసింహం మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం,డిజిటల్ లావాదేవీలు, కరెన్సి,దేశ ఆర్థిక వ్యవస్థలో ఆర్బిఐ పోషిస్తున్న పాత్ర మొదలైన అంశాలపై అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేక క్విజ్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు.మొత్తం నాలుగు దశలలో జరిగే ఈ క్విజ్ పోటిలో రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు 2 లక్షలు,జోనల్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు 5 లక్షలు,జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు 10 లక్షల రూపాయలు బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు.కావున విద్యార్థులందరు ఈ క్విజ్ లో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన రామగుండం సిపి

**నవరాత్రి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలని.....**

**పండుగలు ఐక్యతతో జరుపుకోవాలని సి.పి.శ్రీనివాస్...**

**పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్)** పట్టణ కేంద్రం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని,సోమవారం రాత్రి రామగుండం సి.పి.శ్రీనివాస్ సందర్శించారు.భద్రతా ఏర్పాట్లను పరిశీలించి గణేష్ మండప నిర్వహకులకు పలు సూచనలు తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో హోంగార్డ్ స్థాయి అధికారులు నుండి ఉన్నత అధికారుల వరకు,వినాయక చవితి రోజు నుండి వినాయక నిమజ్జనం శోభయాత్ర రోజు చివరి విగ్రహం నిమజ్జనం చేసి ప్రజలు ఇంటికి వెళ్లే చేరేవరకు విధులు నిర్వహించాలని సూచించారు.అన్ని మతాలవారు ఐక్యతతో ఉంటూ అందరు కలిసి ప్రశాంతమైన వాతావర ణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు తీసుకోవా ల్సిన నిబంధనలు,ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు,అవాంఛ నీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ చేతన, ఏ.సీ.పీ.జీ.కృష్ణ ,పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీ.ఐ.అనిల్ కుమార్,ఎస్ఐ లక్ష్మణ్ రావు ఉన్నారు.



# జాతీయఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత తాడూరికి ఘన సన్మానం



**మంథని సెప్టెంబరు 10 (నినాదం న్యూస్):** మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆప్తమిత్రుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితగా అవార్డు అందుకున్న తాడూరి సంపత్ కుమార్ ను ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెమెంటో, శాలువాతో మంగళవారం ఘనంగా సత్కరించినారు. అవార్డు వచ్చిన సందర్భంగా సోమవారం సాయంత్రం రేవంత్ రెడ్డిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం యైటింక్లయిన్ కాలనీకి చెందిన సంపత్ కుమార్ గత పదిహేనేళ్లుగా జల్లారం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవలే సిరిసిల్లా జిల్లా దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. సంపత్ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆప్తమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల గోల్ మాల్ పై మరోసారి సిఐడి విచారణ.

**సప్తగిరి హాస్పిటల్ లో విచారణ జరిపిన అధికారుల బృందం. .. సిఐడి అదుపులో నిధులు గోల్ మాల్ చేసిన వ్యక్తి?**

**విచారణ నిజమే ధృవీకరించిన హాస్పిటల్ యాజమాన్యం.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్)** ముఖ్యమంత్రి సహాయనిధి నిధుల దుర్వినియోగం పై గతంలో సంచలనం సృష్టించిన సిఐడి అధికారుల విచారణ, రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సిఐడి విచారణ మంగళవారం జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మరొకసారి సిఐడి అధికారులు విచారణ జరిపారు. గతంలో ఇదే హాస్పటల్ లో మేనేజర్ గా పని చేసిన సంతోష్ అనే వ్యక్తిని సిఐడి అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ జరిపినట్లు తెలిసింది. గతంలో సిఐడి అధికారులు సప్తగిరి హాస్పిటల్ కు విచారణ కొరకు రాగా హాస్పిటల్ యజమాన్యం అప్పటి




సిఐడి అధికారులకు పూర్తి వివరాలు అందించి మాకు తెలవకుండా ఇందులో పనిచేసిన మేనేజర్ తప్పుడు సంతకాలతో ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు మంజూరు చేయించు కున్నాడని అధికారులకు తెలిపారు. దానిపై మరోసారి మంగళవారం సిఐడి అధికారులు అప్పటి మేనేజర్ సంతోష్ ను సప్తగిరి హాస్పిటల్ కు తీసుకువచ్చి విచారణ చేపట్టినట్లు తెలిసింది. అనంతరం అతడిని వదిలి పెట్టారా లేక కస్టడి లోకి తీసుకున్నారా అనేది తెలియలేదు. ఈ విషయంపై హాస్పటల్ యాజమాన్యం ను వివరణ కోరగా సిఐడి అధికారులు వచ్చిన మాట వాస్తవమే అని గతంలో పనిచేస్తున్న మేనేజర్ సంతోష్ ను తీసుకొని వచ్చి విచారణ జరిపారని పూర్తి వివరాలు త్వరలోనే వాళ్ళు వెల్లడిస్తారని యాజమాన్యం తెలిపారు. మేము ఎలాంటి తప్పు చేయలేదని మా పేరును వాడుకొని కొంతమంది చేసిన తప్పుడు పనికి అధికారులు విచారణ చేస్తున్నారని యజమాన్యం తెలిపింది.

# టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ని కలిసిన ఎన్ఎస్యుఐ నాయకులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం న్యూస్)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కరీంనగర్ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ లు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుండే క్రియాశీలక పాత్ర పోషించి అంచలంచలుగా ఎదిగిన మహేష్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ సరైన గుర్తింపు ఇచ్చిందని వారు అన్నారు. డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా 2018 సెప్టెంబర్ 18 న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్గా 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్



రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ-పీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్సీగా ఎన్నుకోబడ్డారు. ఇలా ఎన్ ఎస్ యు ఐ నాయకుని హోదా నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. దాదాపుగా 35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కరుదుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా క్రమశిక్షణతో ఎల్లప్పుడూ పార్టీ సేవా కార్యక్రమాలు చేసుకుంటూ మరియు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద ప్రజాగాళాన్ని వినిపించుకుంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఒకటే జెండా ఒకటే జెండాగా పనిచేసుకుంటూ ఉన్నందుకు మహేష్ గౌడ్ కు మంచి గౌరవం దక్కిందని వారు తెలిపారు. మహేష్ కష్టాన్ని నిబద్ధత నీ దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమించడం ఆనంద దాయకంగా ఉందని మరియు పార్టీలో నిజాయితీగా కష్టపడ్డ వ్యక్తులకి ఏనాటికైనా తగిన గుర్తింపు వస్తుందని ఇదే స్ఫూర్తిగా తీసుకొని యువత అందరూ ఉత్సాహంతో పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్, ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు సమీర్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను పూజిస్తే సర్వపాపాలు నశించును

**మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్.**

**గౌడ వీధి గణపతి మండపం వద్ద గోమాతకు ప్రత్యేక పూజలు....**

**dŸTý²ïH u²<, ™d™|¼+‹sY 10 ("H <Š+ qÖ«dt):** గోమాతను పూజిస్తే సర్వపాపాలు నశించును అ ని మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేర కు గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గౌడ వీధి గణపతి మండపం వద్ద మంగళవారం గో మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహి ళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోమాతకు నవధాన్యాలు,పండ్లు, గడ్డి తినిపించి, గోమాత చుట్టూ ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా మా జీ సర్పంచ్ మాట్లాడుతూ సకల దేవతల స్వరూ పం గోమాత అని, గోమాతను పూజిస్తే సర్వ పా పాలు నశించునని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌ డ్ తో పాటు మంద రాజేశ్వరి,అంతటి రాజేశ్వరి ,మంద ఉమా,జాగిరి పద్మ,రవళి,బత్తినిఎల్లమ్మ ,సంధ్య,విజయ,సాత్విక, బత్తిని అనుషతో పా టు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నా రు.

# కేంద్రీకృత వంట గది విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి..

**ఏఐటియు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్.**

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 10(నినాదం న్యూస్) :** మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ , జిల్లా విద్య శాఖ అధికారి పార్సి అశోక్ లకు వినతిపత్రం అందజేశారు , ఈ సందర్భంగాఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని,గత 25 సంవత్సరాల నుండి సుమారుగా 54,000 మంది మద్యాహ్నం భోజనం కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ, స్కూల్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు ,కానీ ప్రభుత్వం వీరందరినీ శ్రమ దోపిడీకి గురిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు ఉద్యోగ భద్రత కోసం జీవోను విడుదల చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ,పీఎఫ్,బోనస్,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రూ.10000/- వేతనం చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని అన్నారు,మెనూ చార్జీలు రూ.25/- ఇవ్వాలని,కోడిగుడ్డు,గ్యాస్,వంట సరుకులు ప్రభుత్వమే ఇవ్వాలని,పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, మద్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాంతమ్మ,ప్రధాన కార్యదర్శి బుజ్జమ్మ,ఉపాధ్యక్షురాలు విజయ,లక్ష్మి,కోశాధికారి ఆశక్కతో పాటు మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు



### ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై దాడి..
# రౌడీ రాణి రాజమ్మ అరెస్ట్

**రాజమ్మను మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేశారు.**

హైదరాబాద్ : వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సుమలతపై యూనియన్ లీడర్ రాజమ్మ )చేసి గాయపరిచిన గాయపరిచిన సంఘటనలో రాజమ్మను మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ మీడియాకు వివరాలను వెల్లడించారు. బిల్ల సుమలత అనే మహిళ గత 15 సంత్సరాలుగా ఎంజీఎం హాస్పిటల్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నది. ఈ క్రమంలో సోమవారం విధులకు హాజరైన సుమలతను రాజమ్మ అడ్డుకుంది. నీకు ఉద్యోగం ఇప్పించిందే నేను రెండు లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసింది. లేకుంటే చంపేస్తానని బెదిరించింది. అలాగే తన వెంట తెచ్చుకున్న ఇనుప చైనుతో సుమలతపై విచక్షణారహితంగా దాడికి పాల్పడింది. సదరు ఉద్యోగి వద్ద ఉన్న పదివేల రూపాయలు, సెల్‌ఫోన్ తీసుకొని దాడికి పాల్పడిందని సుమలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధిరాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆలకుంట రాజమ్మను అరెస్ట్ చేసి ఆమె వద్ద ఉన్న వెయ్యి రూపాయల నగదు, దాడికి ఉపయోగించిన చైన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని ఏసీపీ తెలిపారు.

### హోస్ట్‌గా కాకుండా అప్పుడప్పుడు
## కరణ్‌ను ఆటపట్టించిన షారుఖ్



ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రతిష్టాత్మకమైనదిగా భావించే అవార్డు వేడుకలలో ఐఫా ఒకటి. ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డులు పేరిటా ఈ అవార్డులను ఇస్తుండగా.. 2024కు సంబంధించి వేదికను ప్రకటించారు నిర్వహాకులు. ఈసారి అబుదాబిలోని యాస్ ఐలాండ్‌లో సెప్టెంబర్ 27 నుంచి 29 వరకు ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు ఐఫా అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నేడు ముంబైలో %××ఖీూ% 2024 పేరిటా విలేకరుల సమావేశం నిర్వహించగా.. ఈ వేడుకకు బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ముఖ్య అతిథిగా వచ్చాడు. అయితే ఈ వేడుకను హోస్ట్ చేస్తున్న కరణ్ జోహార్ షారుఖ్‌ని పిలువగా.. కరణ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు షారుఖ్.

### గిరిజనులకు ఖర్చు చేయాల్సిన సొమ్మునే

### తెలంగాణ ఎన్నికల కోసం
## వాడారు : కేటీఆర్



వాల్మీకీ స్కామ్ పైసలే తెలంగాణ కాంగ్రెస్ మొన్న లోక్‌సభ ఎన్నికల్లో వాడిందని ముందు నుంచి తాము అన్నదే నిజమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజనుల బాగుకోసం ఖర్చు చేయాల్సిన సొమ్మును ఎన్నికల ప్రచారం కోసం వాడుకున్న కాంగ్రెస్ నేతలను శిక్షించాలని డిమాండ్ చేశారు.

వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత, కర్ణాటక మాజీ మంత్రి బీ నాగేంద్రనే కీలక సూత్రధారి అని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన చార్జిషీట్‌లో నిర్ధారించిందని కేటీఆర్ అన్నారు. కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన రూ.187 కోట్లు ఏకంగా కాంగ్రెస్ మంత్రి చేతులమీదుగా దారిమళ్లాయని తెలిపారు. ఆ సొమ్ము తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మొన్న లోక్‌సభ ఎన్నికల ఫండింగ్ కోసం ఉపయోగించిందని పేర్కొన్నారు. వాల్మీకి స్కామ్‌లో ప్రధాన నిందితుడు సత్యనారాయణ వర్మ హైదరాబాద్‌కు చెందిన బిల్డర్ అని తెలిపారు. తెలంగాణకు చెందిన ఇద్దరు కీలక కాంగ్రెస్ నేతలకు సత్యనారాయణ వర్మ అత్యంత సన్నిహితుడని చెప్పారు. ఇతనికి సంబంధించిన వ్యాపారంలోనూ ఇక్కడి కాంగ్రెస్ నేతలు భాగస్వాములుగా ఉన్నట్టు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇంకా చాలామంది కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు అనేది నిర్వివాదమని వ్యాఖ్యానించారు. దర్యాప్తు సంస్థలు వాల్మీకి స్కామ్ నిజాలు నిగ్గుతేల్చాలని.. దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

# చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

### కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్





**జవహర్ నగర్, సెప్టెంబర్ 10:నినాదం న్యూస్,** వీరనారి చాకలి ఐలమ్మసేవలు చిరస్మరణీయ మని 3వ డివిజన్ కార్పొరేటర్బల్లి రోజా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కార్పొరేష న్లోనిఅంబేద్కర్ నగర్ చాకలి ఐలమ్మ కాలనీలో ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బల్లి రోజా శ్రీని వాస్ మాట్లాడుతూ ఐలమ్మ వీరత్వం నేటితరం యువతకు ఆదర్శమని. దొరల భూసాములకు ఏదురొడ్డి నిలిచారాని పేదలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు శాగంటి వెంకటేష్. జనార్దన్ పొలాస సాయి కుమార్ పొలాసఅశోక్. సిద్ధులు యాదవ్, మహేష్ గుప్తా, సోమయ్య గౌడ్, టి ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబ రాజ్ కుమార్, సిద్దయ్య. పరుశరామ్. క్రాంతి. కృష్ణ. ఉపేందర్.గిరి రంజిత్. స్వరూప. నర్సమ్మ. తదితరులు పాల్గొన్నారు. రజక చైతన్య కో – ఆపరేటివ్ సొసైటీ అంబేద్కర్ నగర్ నూతన కమిటీ ఎన్నిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిది లోని అంబేద్కర్ నగర్ నూతనకమిటి మేడ్చెల్ జిల్లా ఉపాధ్యక్షులు: మైలారం జనార్దన్ కాప్రా మండలఅధ్యక్షులు శాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షులుగా చీమకోండూరు యాదగిరిప్రదాన కార్యదర్శి పొలాస సాయి కూమార్ఉపాధ్యక్షులు పొలాస అశోక్కోశాదికారి. చిట్యాల పరశురాములుసంయుక్త కార్యదర్శి కొన్నే సంపత్: కార్యవర్గ సభులు :సీ హెచ్,కృష్ణా ఎ,నాగరాజ్పి,ప్రభాకర్ఏం, శ్రీకాంత్ఎన్,రాములు ఎ,వెంకటేష్ఎస్,సాంబయ్యఎ,సమ్మయ్య ఇ,నరేష్వి,లతసలహాదారులు: ఏం సత్తయ్య , ఈ ,సిద్దయ్య , ఏం,ఉపేందర్ ను,ఎన్నుకున్నారు.

# గణనాథుడి కృపతోనే రెండోసారి సీపీ

### ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేసిన సీపీ సీవీ ఆనంద్.. గణేశ్, మిలాద్ ఉన్ నబీ పండుగల బందోబస్తుపై సమీక్ష



హైదరాబాద్: హైదరాబాద్ సీపీగా మళ్లీ వస్తానని అనుకోలేదని, ఆ గణనాథుడి అనుగ్రహంతోనే తిరిగి హైదరాబాద్ సీపీగా వచ్చానని.. గణేశ్ చతుర్థి రోజు హైదరాబాద్ సీపీగా నియామకం జరగడం సంతోషగా ఉందని సీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. మంగళవారం గణేశ్, మిలాద్ ఉన్ నబీ పండుగులకు సంబంధించిన బందోబస్తుపై సెంట్రల్ జోన్, సౌత్‌జోన్ పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు ఆయన ఖైరతాబాద్‌లోని బడా గణేశుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను సెంట్రల్ జోన్ డీసీపీగా ఉన్నప్పటి నుంచి గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు సుదర్శన్, పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో పడుగ పూర్తి చేశారని తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ వద్ద ఇబ్బందులు లేకుండా రద్దీని బట్టి పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. ప్రధాన అంశం 70 అడుగుల గణేశ్ నిమజ్జనం అని, అందులో ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం చూడటానికి లక్షలాది మంది తరలి వస్తారని చెప్పారు. గత సంవత్సరం లాగానే మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం పూర్తయ్యేలా చూడాలని నిర్వాహకులను కోరారు. ఒక భక్తునిగా, ఒక హైదరాబాదీగా ఇక్కడకు నన్ను ఆ వినాయకుడే రప్పించాడని సీపీ పేర్కొన్నారు. శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసులు నిమజ్జనం రోజు సుమారు 40 గంటల వరకు బందోబస్తులో ఉండాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. నగరంలో కీలకమైన జోన్లు సెంట్రల్ జోన్, సౌత్‌జోన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల అధికారులతో బందోబస్తు గూర్చి చర్చించారు. గణేశ్, మిలాద్ ఉన్ నబీ పండుగలకు బందోబస్తు ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ఆయా డీసీపీలు ఇతర అధికారులకు సీపీ దిశా నిర్దేశం చేశారు.

# చిన్నారిని పీక్కుతిన్న వీధి కుక్కలు

### నిజామాబాద్ జిల్లా బోధన్‌లో విషాద ఘటన



శక్కర్‌నగర్, సెప్టెంబర్ 10: వీధి కుక్కలు పది నెలల చిన్నారిపై దాడి చేసి చంపేశాయి. చిన్నారి మృతదేహాన్ని అత్యంత కిరాతకంగా పీక్కుతిన్నాయి. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. బోధన్ పట్టణంలో ఓ మహిళ యాచిస్తూ పొట్టపోసుకుంటున్నది. ఆమెకు పది నెలల కుమారుడున్నాడు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉండే ఆమె సోమవారం రాత్రి బాబును ఓ చెట్టు కింద ఉంచి పనిమీద వెళ్లింది. కాసేపటి తర్వాత వచ్చి చూస్తే బాబు కనిపించలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగారు.

పట్టణ సీఐ వెంకటనారాయణ తన సిబ్బందితో కలిసి.. బాబు అదృశ్యమైన ప్రాంతాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల ఆరా తీయగా మంగళవారం తెల్లవారుజామున కుక్కలు ఓ బాబును నోట పట్టుకుని వెళ్లినట్టు స్థానికుడు పోలీసులకు తెలిపాడు. స్థానికుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించగా అక్కడక్కడ మాంసపు ముద్దలు దొరికాయి. అవి చిన్నారి అవయవాలుగా గుర్తించి బాలుడిని కుక్కలు చంపేసి పీక్కుతిన్నట్టు నిర్ధారించారు. వాటిని సేకరించి బోధన్ ప్రభుత్వ దవాఖానలో అప్పగించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వీధికుక్కల బెడదతో అల్లాడిపోతున్న స్థానికులు తాజా విషాదం నేపథ్యంలో వణికిపోతున్నారు. ఇటీవలే తట్టికోట్ ప్రాంతంలో ఓ బాలుడిని కుక్కలు మెడ పట్టుకుని ఎత్తుకెళుతుండగా అడ్డుకున్న గర్భిణితోపాటు పలువురిపై దాడి చేశాయి. ఆ ఉదంతం మరువక ముందే మరో బాలుడు కుక్కలకు ఆహారంగా మారడం స్థానికంగా తీవ్ర భయాందోళన నెలకొంది.